## 13

# పరిశుద్ధాత్మ ఒప్పింపజేస్తాడు

## (యోహాను 16)

*“అయితే నేను మీతో సత్యము చెప్పుచున్నాను, నేను వెళ్ళిపోవుటవలన మీకు ప్రయోజనకరము; నేను వెళ్ళనియెడల ఆదరణ కర్త మీయొద్దకు రాడు; నేను వెళ్లినయెడల ఆయనను మీయొద్దకు పంపుదును. ఆయన వచ్చి, పాపమును గూర్చియు నీతిని గూర్చియు తీర్పును గూర్చియు లోకమును ఒప్పుకొనజేయును. లోకులు నాయందు విశ్వాసముంచలేదు గనుక పాపమును గూర్చియు, నేను తండ్రియొద్దకు వెళ్లుటవలన మీరిక నన్ను చూడరు గనుక నీతినిగూర్చియు, ఈలోకాధికారి తీర్పు పొందియున్నాడు గనుక తీర్పును గూర్చియు ఒప్పుకొనజేయును. నేను మీతో చెప్పవలసినవి ఇంకను అనేక సంగతులుకలవు గాని యిప్పుడు మీరు వాటిని సహింపలేరు” (7-12 వచనాలు).*

ఒక ముఖ్యమైన సత్యమును తన అపొస్తలులకు ఆ గురువారపు రాత్రి మేడగదిలో తన మరణమునకు ముందు తెలియజేయాలని యేసు ఎదురు చూశాడు. అదేదనగా, యేసు వెళ్ళిన యెడల పరిశుద్ధాత్మ వస్తాడు. ఆయన పరిశుద్ధాత్మను పంపించుతాననునదియే. వారికి పరిశుద్ధాత్మ భవిష్యత్‌లో కార్యములకు కావలసిన సహాయం చేస్తాడు. వాస్తవముగా, వెనువెంట భవిష్యత్‌లో యేసు సంఘము మీద ప్రభువుగా ఏలుబడి ప్రారంభించుటతో (అపొస్తలుల కార్యములు 2:36) పరిశుద్ధాత్మ బోధించడం మరియు నడిపించడం ప్రారంభించవలసియుండెను. ఈ వాస్తవాల వెలుగులో, యేసు వెళ్ళుట వలన పరిశుద్ధాత్మ వచ్చి తన పనిని ప్రారంభించుట అపొస్తలులకు ప్రయోజనము. ఆయన అపొస్తలులకు అవసరము మరియు ఆయన లేకుండ లోకము రక్షింపబడదు.

పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు, మూడు విధాలుగా ఒప్పింపజేయు పరిచర్యలో నిమగ్నమగును. (1) యేసును వెంబడించు అపొస్తలులను దీవించును. (2) ప్రభువు యొక్క భూసంబంధమైన జీవితము మరియు మరణపు పూర్ణత్వమును స్థిరపరచును. (3) అన్యజనులు మారుమనస్సు పొందుటకు ఈ పరిచర్య మూలమైయుండును - దేవునితో నిబంధన సంబంధమైన బాంధవ్యమునకు నడిపించు పశ్చాత్తాపమును కలుగజేయును.

యేసు బోధలను, మరణమును, పునరుత్థానమును గూర్చి పరిశుద్ధాత్మ ఎలాగు లోకమును ఒప్పింపజేయునో ప్రత్యేకముగా యోహాను 16:7-12లో తెలుపబడింది.

### తిరుగుబాటు

అన్యజనులను పరిశుద్ధాత్మ పాపమును గురించి ఒప్పించవలసియుండెను. యేసు యిలా చెప్పాడు, “ఆయనవచ్చి, పాపమును గూర్చి ఒప్పుకొనజేయును ...” (16:8). ఆయన లోకము యొక్క వాస్తవమును మరియు పాపపు అపరాధమువలన ఆయనను తిరస్కరించుటను ఒప్పుకొనజేస్తాడు. లోకమునకు ఏది నిజము లేదా అబద్ధము అని తన సొంత ప్రమాణము కలదు. అది నీతిని తగ్గించి పాపమును మహిమపరచును. పాపమును తప్పుగా ఎంచేబదులు దానిని అంగీకరిస్తుంది, మరియు లోకము యేసును అంగీకరించడానికి బదులుగా ఆయనను

సిలువవేసింది. Charles R. Erdman ఈ సత్యమును ప్రతిబింబించాడు:

> అపనమ్మకము పాపము అని దీని అర్థము కాదు; అది అయి ఉండవచ్చును; లోకము యేసుని తిరస్కరించుటను ఆధారము చేసుకొని లోకము యొక్క పాపపు స్థితిని ఒప్పింపజేయును. క్రీస్తునందు విశ్వాసముంచక పోవుటయే పాపం; అయితే, క్రీస్తును తిరస్కరించుటయే పాపమనే సత్యమును యిక్కడ బోధిస్తుంది. క్రీస్తు మంచివాడు, పరిశుద్ధుడు, మరియు నిష్కళంకుడు; ఆయనను తిరస్కరించుట ఒక మంచితనమును మరియు పరిశుద్ధతను మరియు నిష్కల్మషమును మరియు ప్రేమను ఒప్పుకొనుటను వ్యతిరేకించుట అవుతంది. క్రీస్తు ప్రకటింపబడినప్పుడు ఆయన శీలమునకు గీటురాయి అవుతాడు.[1]

పరిశుద్ధాత్మ – అపొస్తలుల ద్వారా మరియు ప్రేరేపించబడిన లేఖనములద్వారా – పాపపు వాస్తవికతను చూపించుటయే గాక పాపపు స్వభావాన్ని కూడ చూపుతాడు. పాపము అంటే ఏమిటో గుర్తిస్తాడు, దానియొక్క శీలమును స్పష్టము చేస్తాడు, మరియు అది చేర్చు గమ్యమును వివరిస్తాడు.

యేసు యిలా చెప్పాడు, "ఆయన వచ్చి లోకమును ఒప్పుకొనజేయును ... పాపమును గూర్చి, లోకులు నాయందు విశ్వాసముంచలేదు గనుక" (16:8, 9). ధర్మశాస్త్రమును లేదా దేవుని ఆజ్ఞలను అతిక్రమించుట అని పాపమంతటిని వర్ణించవచ్చును. ఎలాగైనప్పటికి, యేసు చెప్పినట్లుగా, దేవుని కుమారుని, దేవుని వాక్యమును అనుగ్రహించుటకు పంపబడి మరియు ఆయన రక్షణ మార్గమును తెచ్చిన యేసుని తిరస్కరించుట గొప్పదైన పాపమని మనం చెప్పవచ్చును. ఇది ప్రాణాంతకమైన పాపము. యేసు వెళ్ళిపోయిన తరువాత, పరిశుద్ధాత్మ యేసు మాట్లాడిన మాటలను జ్ఞాపకముచేయును, ఆయన చేసిన పనులను మరియు లోకమునకు ఆయన తెచ్చిన రక్షణను అందిస్తాడు. ఎవరు క్రీస్తు సందేశమును మరియు క్రీస్తును తిరస్కరిస్తారో వారు తమంతట తాము దోషులని కనుగొంటారు. అపొస్తలులలో మరియు ఇతర ప్రేరేపించబడిన మనుష్యుల ద్వారా పనిచేస్తూ ఈ సత్యమును స్థిరపరుచుటయే పరిశుద్ధాత్మ సాక్ష్యమై ఉంది.

### నీతి

దానితో పరిశుద్ధాత్మ లోకమును నీతిని గూర్చి ఒప్పుకొనజేయును. యేసు యిలా చెప్పాడు, "ఆయన వచ్చినప్పుడు లోకమును పాపమును గూర్చి మరియు *నీతిని* గూర్చి ఒప్పుకొనజేయును ..." (16:8; నొక్కి చెప్పింది నాది). నిజమైన నీతి ఏమిటో లోకమునకు పరిశుద్ధాత్మ చూపవలసియుండెను, మరియు వారు సిలువ వేసిన యేసు, దేవునియొక్క నీతి అయి ఉండెనని నిరూపించవలసియుండెను. ఎవరు నీతిని కోరుతారో వారిని దేవునితో నిజమైన బాంధవ్యములోనికి నడుపుట మరియు నిష్కపటమైన హృదయముతో ఉన్నవారిని నీతి విశ్వాసమునకు నడుపుటను పరిశుద్ధాత్మ చేస్తాడు. అటువంటి నీతి దేవుని ఆజ్ఞలలో నడుచుట ద్వారా వస్తుంది. దానికి ఒకడు నీతిని పొంది మరియు దానిలో నిలిచియుండాలి, అతడు దానిలోకి నడుపబడాలి మరియు దానిలో నిలిచియుండాలి. పరిశుద్ధాత్మ, దేవునియొద్దనుండి పంపబడిన సత్యము అనుగ్రహించుటవలన, ఈ అద్భుతమైన ఉద్దేశములు నెరవేర్చబడతాయి.

"నేను తండ్రియొద్దకు వెళ్ళుటవలన మీరిక నన్ను చూడరు" (16:10) గనుక నీతిని

గూర్చి లోకమును ఒప్పుకొనచేయుట అవసరమని ప్రభువు అపొస్తలులకు వివరించాడు. అపొస్తలులకు మరియు లోకమునకు నీతి అంటే ఏమిటో ఆయన చూపించియుండెను. అయినను యేసు ఎంతోకాలము ఇక్కడ ఉండి బోధించడు మరియు నివసించడు, వ్రాయబడిన వాక్యమును ఉపయోగించి పరిశుద్ధాత్మ బోధించే పని తీసుకోవలసియుండెను, యేసును అనీతిమంతుడని లోకము ఆయనను తిరస్కరించింది, కాని పరిశుద్ధాత్మ మృతుల పునరుత్థానమును ప్రకటించుటవలన మరియు ఆయన ఆరోహణమును ప్రకటించుట ద్వారా నీతిని స్థిరపరచవలసియుండెను. యేసు తండ్రి కుడిపార్శ్వమునుండి మధ్యవర్తిత్వమును, సమాధానపు పనిని పరిశుద్ధాత్మ ప్రకటించును.

## ప్రతిఫలము

మూడవది, పరిశుద్ధాత్మ తీర్పును గూర్చి లోకమును ఒప్పించాలి. యేసు యిలా చెప్పాడు, "ఆయన వచ్చి పాపమును గూర్చియు నీతిని గూర్చియు *తీర్పును* గూర్చియు లోకమును ఒప్పుకొనజేయును" (16:8; నొక్కి చెప్పింది నాది). పరిశుద్ధాత్మ ప్రస్తుతపు తీర్పును మరియు భవిష్యత్ తీర్పును లోకమునకు చెప్పవలసియుండెను. ఆ తీర్పు వచ్చియుండెనని యేసు బోధించాడు: "ఇప్పుడు ఈ లోకమునకు తీర్పు జరుగుచున్నది; ఇప్పుడు ఈ లోకాధికారి బయటకు త్రోసివేయబడును" (12:31). ఆయన చివరి, మరియు ముందున్న శాశ్వతమైన తీర్పును ప్రచురించాడు (12:48; మత్తయి 25:34–46). పరిశుద్ధాత్మ పనిలో భాగముగా అదే వర్తమానమును లోకమునకు తెలియజేయాలి. దేవుడు ఆయన నియమించిన ఆ దినమున ప్రతివాని లెక్క అడుగుతాడు, లోకము ఈ సత్యముతో ఎదుర్కొనవలసియుండెను. లేనియెడల, పాపుల జవాబుదారీతనపు భావనను నిర్లక్ష్యము చేస్తారు. పరిశుద్ధాత్మ సాక్ష్యముద్వారా, ఈ వర్తమానము భూమిమీద చివరి ప్రజలకు కూడ నిరంతరాయముగా అందించబడాలి.

ప్రజలను ఒప్పించుటకు పరిశుద్ధాత్మ వచ్చుచుండెను. "ఈ లోకాధికారి తీర్పుపొందియున్నాడు గనుక తీర్పును గూర్చి ఒప్పుకొనజేయును" (16:11). ఆయన నీతియుక్తమైన జీవితంలో, పాపము కొరకు మరణములో, మరియు ఆయన బోధలలో ఈ లోకమును గూర్చిన తీర్పును గూర్చి చెప్పియున్నాడు. ఆయన ఈలోకాధికారిని, చీకటికి యువరాజును, ఆయనను అనుసరించు వారందరికి తీర్పు తీర్చియున్నాడు. ఈ తీర్పు యేసు జీవితంలో మరియు ఆయన సిలువపై మరణంలో స్పష్టముగా ప్రకటించాడు. అయినప్పటికీ, ఈ లోకపు తీర్పును గురించిన సమాచారము ఈ లోకము ముందు స్పష్టముగా ఉంచబడాలి. పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు ఈ పనిమీద ఉండవలసియుండెను.

## ముగింపు

పరిశుద్ధాత్మ రాకను గూర్చి యేసు అపొస్తలులతో చేసిన సంభాషణలో దేవునికి దూరముగా ఉన్న ప్రజలకొరకు, లోకముకొరకు పరిశుద్ధాత్మ ఏమి చేస్తాడో అనే విషయమునకు తన సూచనలను పరిమితి చేసాడు. ఆయన వారికి లోకము ఎదుర్కొను మూడు ప్రాముఖ్యమైన విషయములను జ్ఞాపకము చేశాడు: పాపము, నీతి మరియు తీర్పు – అనగా, తిరుగుబాటు, నీతి మరియు ప్రతిఫలము. లోకస్తులు దేవుని యొద్దనుండి వేరైనారన్న విషయాన్ని గురించి బోధించబడాలి, దేవుని ఎదుట వారి నీతి అవసరత, మరియు జవాబుదారితనము గురించి

వారు బోధింపబడాలి.

ఈ పదములను మనస్సులో ఉంచుకొని, ప్రేరేపించబడిన లేఖనములనుండి క్రైస్తవేతరులకు ఈ రోజున ఏమి బోధించాలి? పోగొట్టుకున్న వ్యక్తి ఏమి వినవలసియున్నది? యేసు ఒక వాక్యములో సంగ్రహించాడు: "ఆయన వచ్చి పాపమును గూర్చియు నీతిని గూర్చియు తీర్పును గూర్చియు లోకమును ఒప్పుకొనజేయును. లోకులు నాయందు విశ్వాసముంచలేదు గనుక పాపమును గూర్చియు, నేను తండ్రియొద్దకు వెళ్ళుటవలన మీరిక నన్ను చూడరు గనుక నీతిని గూర్చియు, ఈలోకాధికారి తీర్పు పొందియున్నాడు గనుక తీర్పును గూర్చియు ఒప్పుకొనజేయును" (16:8–11).

*"కొన్ని దినములైన తరువాత ఫేలిక్సు యూదురాలైన ద్రుసిల్ల అను తన భార్యతోకూడ వచ్చి పౌలును పిలిపించి, క్రీస్తు యేసునందలి విశ్వాసమును గూర్చి అతడు బోధింపగా వినెను. అప్పుడతడు నీతిని గూర్చియు ఆశానిగ్రహమును గూర్చియు రాబోవు విమర్శను గూర్చియు ప్రసంగించుచుండగా ఫేలిక్సు మిగుల భయపడి – ఇప్పటికి వెళ్లుము, నాకు సమయమైన నిన్ను పిలువనంపింతునని చెప్పెను" (అపొస్తలుల కార్యములు 24:24, 25).*

*"పాపమును, నీతి మరియు తీర్పును గురించి ఏ అవిశ్వాసినైన ఒప్పించుటకు మానవ సామర్థ్యము చాలదు. ప్రత్యేకమైన పాపము చేసినప్పుడు కావలసినంత సాక్ష్యముతో న్యాయాధిపతి ముందుకు ఒక వ్యక్తిని తీసుకువచ్చినప్పుడు; అతనిమీద నేరము స్థాపించుటకు అవకాశము కలుగవచ్చును; కాని లోతైన సత్యమును అంగీకరించుటకు, అతను పాపియని, చెడ్డ హృదయము గలవాడని, క్రీస్తునందు విశ్వాసములేని కారణమున శిక్షకు తగినవాడని ఒప్పించుట పూర్తిగా మరొక విషయము. ఒక మనిషిని నైతికత స్థాయికి తీసుకు రావడం చాలా కష్టమేమికాదు; దాదాపు ప్రతి మనిషి ఏదో ఒక విషయం వద్ద నైతిక చట్టముతో ఏకీభవిస్తాడు. మచ్చలేని నారబట్టవంటి దేవుని నీతితో పోల్చినప్పుడు తన స్వనీతి మురికి చింపిరి గుడ్డలవంటిదని తనలో చైతన్యము కల్గించుట సాధారణమైన బోధన వలన ప్రభావితం చేయబడదు.*[2]

---

సూచనలు

[1]Charles R. Erdman, *The Gospel of John: An Exposition* (Philadelphia: Westminster Press, 1946), 145. [2]Merrill C. Tenney, *John: The Gospel of Belief* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1948), 237.